RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




నల్గొండలో దారుణం..
తండ్రి, కొడుకులు మృతి..!




ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత
ప్రభుత్వానిదే

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :266 | మంగళవారం 09 జూన్ 2026 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# ప్రపంచస్థాయి నగరంగా హైదరాబాద్

## శేరిలింగంపల్లిలో రూ.1,674 కోట్ల పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి 08జూన్ మన సాక్షి



హైదరాబాద్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.సోమవారం ఖానామెట్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనంతో పాటు మియాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 1,674.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డిమంత్రి శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మల్ రెడ్డి , నవీన్ యాదవ్ చైర్మన్ లు జేరిపేటి జైపాల్, బండి రమేష్, రఘునాథ్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్లు, సీఎంసీ కమిషనర్ సృజన , జోనల్ కమిషనర్లు నారాయణ్ అమిత్ మాలెంపాటి, మయాంక్ సింగ్, పోలీస్ కమిషనర్ డా. రమేష్ రెడ్డి అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మియాపూర్ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒకే నగరంగా ఉన్నప్పుడు పరిపాలనా పరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా స్పష్టమైన సరిహద్దులతో కార్పొరేషన్లను రూపొందించామని చెప్పారు. కార్పొరేట్ కంపెనీల కార్యాలయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కార్పొరేషన్ కార్యాలయం భవనాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. మియాపూర్‌లో ద్విముఖ వంతెన, రెండు అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ క్రాస్ రోడ్ వరకు ఐదు వరుసల ద్విముఖ పైవంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా తగ్గించేందుకు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయాలు మాట్లాడుకుందామని, రెండేళ్లు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. సైబరాబాద్‌లో అనేక ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే వెళ్తున్నాయని చెప్పారు."దేశంలోని ప్రధాన నగరాలైన దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయి. ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కాలుష్యం వల్ల దిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారు. మన హైదరాబాద్ నివాసానికి అనుకూలంగా ఉంది. పెద్ద నగరాలకు ఉన్న సమస్యలు హైదరాబాద్‌లో లేకుండా చూసేందుకు నిపుణులతో మిగతా 5లో

> సబర్మతి, గంగా, యమున నదులను ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అన్నారు. మూసీ ప్రక్షాళనకు సహకరించమని భాజపా ఎంపీలు మోదీని అడిగారా12 ఏళ్లుగా మోదీ ఏం చేశారో? రెండేళ్లు సీఎంగా నేను ఏం చేశానో చర్చకు సిద్ధం.




## హోర్ముజ్ జలసంధి మూసివేత

సంక్షోభంకొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం

దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు

కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి




## విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

- ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు
- 9మంది కార్మికుల దుర్మరణం
- ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- మంటలు చెలరేగడంతో మృతలు సంఖ్య పెరిగే అవకాశం
- ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
- ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..అధికారులతో ఆరా
- హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత

ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిపమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

## సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

### తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం



- రూ.110 కోట్లతో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్
- రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణ
- ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

2లో..

రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి.




## ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

- విదేశ ప్రయాణికులు రాకపై ప్రత్యేక నిఘా
- ఎబోలా లక్షనాలు ఉంటే గుర్తించి గాంధీకి తరలింపు
- వ్యాధి లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాల్సిందే
- అధికారులతో సమీక్షించిన

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర




## రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు




## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు

రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం

ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

## బొగ్గు దిగుమతలును తగ్గించేయత్నం




- బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్
- మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు
- గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి
- కోల్ రంగంలో సంస్కరణలతో ఐదులక్షల మందికి ఉపాధి
- క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు.




## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

ఇరాన్‌ను వీడాలని భారత్ అడ్వైజరీ

# ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

హైదరాబాద్: కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణెలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించగా.. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. సీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణెలిలోని ఎన్ఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. అనుమానిత సాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి సూచించారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు. సాంపిల్ వచ్చిన వెంటనే టెస్టులు చేసి, ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ఆయన వివరించారు. విదేశాల నుంచి వచ్చే కొంత మంది ప్రయాణికులు తమకు ఇచ్చిన అడ్రస్‌లో ఉండడం లేదని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ అంశంపై మంత్రి సీరియస్‌గా స్పందించారు. ఎబోల ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తమ చిరునామా, ఫోన్ నంబర్ తదితర వివరాలను కచ్చితంగా, సక్రమంగా అందించాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు వివరాలు అందించడం లేదా వాస్తవాలను దాచిపెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. తప్పు సమాచారం ఇచ్చే వారిపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ సహా వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు సమాచారం అందించినట్లయితే చట్టపరమైన చర్యలు, కేసుల నమోదు వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే విషయాన్ని శంషాబాద్ విమానాశ్రయంలోనే ప్రయాణికులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి సూచించారు.



# రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండిపడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# హోర్ముజ్ జలసంధి మూసివేత

న్యూఢిల్లీ: హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు.



# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.
ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ÷నాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.
వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ



# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు.
లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు.



# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిప్రమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్రమాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.


# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

న్యూఢిల్లీ: పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రేమ సంబంధాలు అన్నీ వివాహానికి దారితీయవని తెలిపింది. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో ఏర్పడిన ప్రేమ బంధం తర్వాత వివాహంగా మారకపోయినా, దానిని మోసం లేదా నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అలాగే, ప్రేమలో ఉన్న సమయంలో వివాహం చేసుకుంటామని భావించి శారీరక సంబంధం ఏర్పడినప్పటికీ, తర్వాత వివిధ కారణాల వల్ల పెళ్లి జరగకపోతే ప్రతి సందర్భంలోనూ అది మోసం చేసినట్లుగా భావించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన సమయంలో వివాహం చేసుకునే నిజమైన ఉద్దేశం ఉందా?, లేదా? అనే అంశాన్ని ఆయా కేసుల వారీగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం సూచించింది. ఇద్దరి పరస్పర సమ్మతితో ఏర్పడిన సంబంధాలు, మోసపూరితంగా వివాహ వాగ్దానం చేసి ఏర్పడిన సంబంధాల మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం తెలిపింది. కేవలం సంబంధం వివాహానికి దారితీయ లేదనే కారణంతో ఒకరిపై మరొకరు మోసపూరిత ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని కోర్టు అభిప్రాయపడింది.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో వీరు పాల్గొన నున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరుకానుండగా, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది.దేవిధంగా, త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం కూడా ఈ సమావేశంలో
ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలపై కూడా చర్చలు జరగవచ్చని సమాచారం. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్‌లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు కేంద్ర నాయకత్వంతో చర్చించే అవకాశం ఉంది.

# ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే



భీమవరం: ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని అన్నారు. సోమవారం సిద్దాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగు నీరు, సాగునీరుకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే బాధ్యతను మంత్రి రామానాయుడికి అప్పగించామన్నారు. ఎప్పుడు చూసినా గోదావరి జిల్లా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పంటలు పండించడంలో జిల్లాలో రైతులకు మించిన వారు లేరని కొనియాడారు. రాయలసీమ, విశాఖ జిల్లాల్లో పరిశ్రమల కోసం భూములు కావాలంటే ఇస్తారని.. ఇక్కడ మాత్రం సెంటు భూమి కూడా ఇవ్వరని అన్నారు. అక్వా రైతుల సంక్షేమం కోసం ఓ ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశాంతంగా ఉండే ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారని.. గొడవలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజల భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని మండిపడ్డారు. గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టుకున్న రైతు గుర్తుకు రాలేదని వ్యాఖ్యానించారు. 'మీ భూమి మీద సైకో ఫొటో వేశారు. భూమి మీది.. ఫొటో సైకోది.. నిద్ర లేస్తూనే ఆయన మొహం చూడాల్సి వచ్చేది. జగన్ పిచ్చితనానికి ట్రీట్‌మెంట్ ఎక్కడ ఉందో తెలీదు. మీకేమైనా తెలిస్తే, ఆ అడ్రస్ ఆయనకు పంపుతాను' అంటూ సీఎం చంద్రబాబు సెటైరికల్ కామెంట్స్ చేశారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేశామని చెప్పారు. 6,688 గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూ రికార్డులు అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 26 లక్షల పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. నిషేధిత జాబితా 22ఎలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో రూ.8వేల కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని చంద్రబాబు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఆక్వా రైతుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో భూ రికార్డుల సంస్కరణలు, రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరి జిల్లాలు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నిలిచాయని కొనియాడిన సీఎం.. ఈ ప్రాంత రైతులు భూమిని సమర్థంగా వినియోగించుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని, భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం సీఎం చెప్పుకొచ్చారు. భూమి రికార్డులను మరింత భద్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌లు, అధునాతన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాము. కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ప్రమాణాల తరహాలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందిస్తున్నాము. రీ-సర్వే, ఈ-కేవైసీ ప్రక్రియల అనంతరం మాత్రమే పాస్ పుస్తకాలు ముద్రిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసాము. ఇంకా 62.32 లక్షల పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది, నిర్ణీత గడువులోగా 90 లక్షల మంది భూ యజమానులకు పాస్ పుస్తకాలు అందజేయడమే లక్ష్యం. గత పాలనలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు మూడు సంవత్సరాల పాటు కృషి చేయాల్సి వచ్చింది. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నాము. రీ-సర్వే 2.0 కింద ఇప్పటికే 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేసాం. అమ్మకం, బహుమతి, విభజన వంటి 9 లక్షల భూ లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నాము. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేస్తూ రూ.10 లక్షల లోపు ఆస్తులకు కేవలం రూ.100తో బదిలీ సౌకర్యం కల్పించాము. అంతకంటే ఎక్కువ విలువ గల ఆస్తులకు రూ.1,000 స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది' అని సీఎం చెప్పారు. అలాగే పాత భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని.. 1బీ, అడంగల్, డీకేటీ, ఇనాం, సీలింగ్ రికార్డులను డిజిటల్ రూపంలోకి తీసుకువస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని, 15 జిల్లాల్లోని 33,012 ఎకరాల షరతు గల పట్టా భూములపై ఆంక్షలను కూడా ఎత్తివేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు జమ చేశామని, కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు రావడానికి నెలల తరబడి పట్టేదని, ప్రస్తుతం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. గోదావరి డెల్టా ప్రాంతంలో కాలువలు, చెరువుల మరమ్మతులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఆక్వా చెరువులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, దాణా ధరలు పెరగడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.



# బొగ్గు దిగుమతులను తగ్గించేయత్నం

హైదరాబాద్: క్రమంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతులను తగ్గించే పనిలో ఉన్నామని
కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వారం బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ.1.89లక్షల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చాం అన్నారు. ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. గతంలో బొగ్గును చైనా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. అయితే ఇప్పుడు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం అని వివరించారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నాం. ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తాం. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. గతంలో బొగ్గు రంగం అవినీతి, అక్రమాలు, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కొనేదని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రంగం పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. కోల్ రంగంలో సంస్కరణల ఫలితంగా దేశవ్యాప్తంగా సుమారు ఐదులక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బొగ్గు కేటాయింపుల వ్యవహారంలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని.. అప్పటి కేంద్ర బొగ్గు మంత్రి జైలుకు వెళ్లిన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కోల్ రంగం పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తోందని అన్నారు. ప్రపంచంలో బొగ్గు వినియోగంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని, దేశ విద్యుత్ ఉత్పత్తిలో 72శాతం బొగ్గుపైనే ఆధారపడి ఉందని మంత్రి వివరించారు. ఈ ఏడాది దేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాయిని చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం దేశ అవసరాలకు సరిపడేలా 80 రోజుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా కోల్ సంస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు. స్టీల్, ఎరువుల పరిశ్రమలతో పాటు అనేక రంగాలకు బొగ్గు కీలక ముడి పదార్థమని పేర్కొన్న కిషన్ రెడ్డి, గతంలో విదేశాల నుంచి భారీగా బొగ్గు దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు దేశీయ ఉత్పత్తి పెరగడంతో దిగుమతులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మైనింగ్ ప్రాంతాల్లో రైల్వే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ రవాణా ఖర్చులు తగ్గించే చర్యలు చేపడుతు న్నామని చెప్పారు. క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పోటీ నెలకొందని, వాటి కోసం
దేశాధినేతలను కూడా కిడ్నాప్ చేసే స్థాయికి పరిస్థితులు వెళ్లాయని ఆయన వ్యాఖ్యానించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## చైర్మన్ నివేదిత లక్షాది



**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డు చర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సూర్యాపేటను స్వచ్ఛతలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సూర్యాపేటను గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, బైరబోయిన శ్రీనివాస్, నాయకులు నిమ్మల వెంకన్న, టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్ ఉమా రాణి, మున్సిపాలిటీ మేనేజర్ ఎం బుచ్చిబాబు, ఆశ వర్కర్ ఎస్కే షబీనా సుల్తానా, ధనమ్మ, ఆర్పీ రోజా,వార్డు జవాన్ మల్లేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**చింతపల్లి. జూన్ 8 మన సాక్షి.**



గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రోటి గడ్డ తండ సర్పంచ్ నేనవత్ రాజు నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని మండల అధికారుల సమన్వయంతో గ్రామానికి అన్ని చేరే విధంగా అందరం కలిసికట్టుగా ఉండి కృషి చేద్దామని సర్పంచ్ రాజు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులతో కలిసి తీర్మానాలు చేశారు. ముఖ్యంగా డ్రైనేజ్, విద్యుత్, వీధిలైట్లు త్రాగునీటి సమస్య, నర్సరీ పెంపకం, సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకుని అధికారులతో చర్చించి గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం అన్నారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నట్లయితే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తన దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు సూచించారు. ఈ సమావేశ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్న గోశాలలకు తగిన వసతులు కల్పించాలి

**చింతపల్లి. జూన్ 8 మనసాక్షి..**




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గోశాలల కు తగిన వసతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గోశాల సేవా సమితి అధ్యక్షులు విజయరాం కోరారు. సోమవారం హైదరాబాదులోని జంతు సంరక్షణ డైరెక్టర్ అధికారి గోపి అడిషనల్ డైరెక్టర్ సుబ్బారాయుడులను తెలంగాణ రాష్ట్ర గోశాల సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో వారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పశుగ్రాసం, వైద్య సదుపాయం,మందుల సరఫరా, టీకాలు, గోశాలకు ఉచిత విద్యుత్, మంచినీరు, పశుగ్రాస విత్తనాలు, గోవుల గుర్తింపు కొరకు చెవి పోగులు,గడ్డి కోసే పరికరాలు,మినరల్ మిక్సర్ తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోశాలలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గోశాలకు అందించాలని, వినతి పత్రంలో కోరారు. ముఖ్యంగా అక్రమ గో రవాణా గోవధ నిరోధించుటలో భాగంగా పశు వైద్యులు నిరుపయోగమని జారీ చేసే ధ్రువపత్రాలు కచ్చితంగా 14 సంవత్సరాలు దాటి ఉంటేనే జారీ చేయాలని విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన అధికారులు అతి త్వరలో తెలంగాణ గోశాల సమితి వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గోశాలల వారిని దశల వారిగా 40 గోశాలల నిర్వాహకులతో ఆనిమల్ వెల్ఫేర్ బోర్డులో సమావేశం నిర్వహించి ఆ గోశాలలను అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ లో చేర్చుకుంటామని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. డైరెక్టర్ గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదర్శ రైతులకు గో ఆధారిత వ్యవసాయంలో ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గోశాలల సేవా సమితి అధ్యక్షులు విజయరామ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల సేవా సమితి అధ్యక్షులు విజయ రాం , ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గురుస్వామి , కోశాధికారి మంచి కంటి ధనంజయ, కార్యదర్శి శ్రీమతి గొంది ఝాన్సీ లక్ష్మీబాయి , పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు లాభసాటి పంటలపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే 99 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా అధికారులు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

**వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటలు :**

ప్రస్తుత సీజన్‌లో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సాంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా లాభసాటిగా ఉండే ఇతర పంటలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలంలో ఎల్నీనో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని గుర్తుచేశారు. వర్షాలు సకాలంలో పడకపోతే, వరి పంట చేతికొచ్చే సమయానికి ఆశించిన దిగుబడి రాక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా.. విడతల వారీగా ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో వ్యవసాయ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు కోసం తమ ఇళ్లకు వచ్చే బీఎల్ఓల దగ్గర ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి అందించాలని కోరారు. అలాగే, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం అందడం ఎంతో కీలకమని, ఆ దిశగా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రామన్నగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచి, ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**ఈ నెల 25 లోపు బిల్లులు సమర్పించాలి :**

గ్రామంలోని వార్డుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఈ నెల 25వ తేదీ లోపు సబ్మిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, ఎంపీడీవో బాలకృష్ణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే సభలు

**వెల్దండ జూన్ 08 మన సాక్షి:**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రత్యేక కార్యచరణలో భాగంగా మండల పరిధిలోని అజిలాపూర్, కుందారం తాండా, భైరాపూర్, నాగారగడ్డ తాండా, చేదురుపల్లి, ఉబ్బలగట్టు తాండా, పోచమ్మగడ్డ తాండా, కొట్ర గ్రామాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈసం కృష్ణయ్య మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంత ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి, నీటి సంరక్షణ, పారిశుధ్యం, త్రాగునీటి నిర్వహణ గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇంకా ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పథకాలు గురించి తెలియజేస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, శాఖల వారీగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామని గ్రామసభలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు సిద్ధగోని రమేష్ గౌడ్, సాల్యా నాయక్, ధన్ సింగ్ నాయక్, కేస్య నాయక్, మహిపాల్ నాయ, శారద చెన్నయ్య మరియు అందరు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**



గరిడేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ నగర్లో గల సునంద రైస్ ఇండస్ట్రీ ట్రేడ్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ మరియు జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ ప్రజల తరఫున కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

రవి మాట్లాడుతూ అంబేద్కర్ జనావాస మధ్యలో ఉన్న సునంద రైస్ ఇండస్ట్రీస్ భారీ రైస్ మిల్లు వలన ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆరంజ్ జోన్లో ఉండే రైస్ మిల్ ప్రజావాసమధ్యలో ఉండకూడదని, నియమ నిబంధనలు ఎలాంటివి పాటించకుండా మిల్లు నిర్మాణం జరగడం వలన రాజ్యాంగ కల్పించిన ఆర్టికల్ 21 విగాంతం కలుగుతుందని, ఇట్టి మిల్లు వలన ట్రాఫిక్ జాము అనేక మిల్లు నుండి ఎలువడే దుమ్ము కాలనీ పై పడటంతో మిల్లు నుండి వచ్చే ధ్వని కాలనీ ప్రజలకు రాత్రి ఇబ్బందికరంగా కలిగిస్తోంది ఆక్సిడెంట్ కూడా జరిగాయని, మిల్లు వచ్చే సౌండ్ వల్ల చదువుకునే విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బంది అవుతుందని కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజా నివాసంలో, గుడికి, బడికి దగ్గరలో ఉన్న మిల్లుకు సంబంధించిన లైసెన్స్ రద్దు చేసి, ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని అంబేద్కర్ కాలనీ

ప్రజల కోరుకుంటున్నారు. ఈ విషయమే స్పందించిన కలెక్టర్ తక్షణమే ఇంటి సమస్యపై ఎంక్వయిరీ చేయించి సమస్య పరిష్కారాలు చేస్తామని హామీ ఇవ్వడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు నకిరేకంటి రవి, పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజ్, మచ్చ వేణు, కుర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**పెన్ పహాడ్ జూన్ 8 మన సాక్షి:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగినది ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జానయ్యతో కలిసి ఏర్పాటుచేసిన గ్రామసభలో సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఆమె అన్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువల సమస్య, వీధుల శుభ్రత ,వీధి దీపాలు ఏర్పాటు, శుద్ధ జలాలు అందించడంలో ముందంజలో ఉన్నామని గ్రామములో పలు రకాల సమస్యలను పరిష్కరించామని మిగిలి ఉన్న గ్రామ సమస్యలను ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని ఆమె అన్నారు. గ్రామములో పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఆమె సూచించారు . గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యను విద్యుత్ ఏఈ శ్రీనివాస్ సహకారంతో పరిష్కరిస్తానని ఆమె అన్నారు .ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సర్పంచులు ముందంజలో ఉండాలని గ్రామ పాలకమండలితో కలిసి పని చేయాలని ప్రజలకు ఉన్న సమస్యలను ప్రతి ఒక్కటి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్ ,డాక్టర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య, ఉపసర్పంచ్ రణపంగా లచ్చయ్య, వార్డు నెంబర్స్ సుంకర రమణ, మల్లేపల్లి సారిక, ఎస్ కె ఉస్మాన్, నల్లపు రవి కిషోర్, వివో ఏ మల్లేశ్వరి, అంగన్వాడి టీచర్ లలిత, దాచేపల్లి సుధాకర్, మధ్యకపు నర్సిరెడ్డి, రణపంగా దుర్గయ్య, సైదులు, ఆశా వర్కర్లు సుజాత, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ అండ్ కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా పడిదెల ప్రసాద్ నియామకం

**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**



హ్యూమన్ అండ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా సూర్యాపేట పట్టణానికి చెందిన పడిదెల ప్రసాద్ నియమితులు అయ్యారు. సోమవారం హైదరాబాదులో జరిగిన హ్యూమన్ అండ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్టేట్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా మూడో వార్డు కు చెందిన పడిదల ప్రసాద్ ను రాష్ట్ర కోఆర్డినేటర్ గా చైర్మన్ చాగంటి నరేష్ నియమించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ ప్రత్యేకమై ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో నమ్మకం తో నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిస్వార్థంగా నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలు ఎవరికి ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయండని మీకు అందుబాటులో ఉండి న్యాయం చేసేంతవరకుపోరాటం చేస్తానని అన్నారు. తనను నియమించిన రాష్ట్ర కోఆర్డినేటర్ చైర్మన్ చాగంటి నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కల్మలచెరువులో బడిబాట శ్రీ

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాల సోమవారం కల్మలచెరువు సంయుక్తంగా గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను,హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాశం అరుణ, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అమరవరపు సంధ్య హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు, పిఎస్ హెడ్ మాస్టర్ చీకటి సైదులు ఆధ్వర్యంలో కల్మలచెరువు నందు బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రుల నుండి మంచి స్పందన పాఠశాలలో చేరటానికి సంసిద్ధ తెలిపినారు. గ్రామపంచాయతీ టాక్టర్ తో ఫ్లెక్సీలు కట్టుకొని మైకు తోని పత్తి ఇంటిని ప్రతి బజారు నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిఎస్ ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

## గ్రామ సర్పంచ్ చెన్నగానిసాంబయ్య

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**



గరిడేపల్లి మండలం, వెలిదండ గ్రామంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు. గ్రామస్తులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ చెన్నగాని సాంబయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు , వార్డు సభ్యులు ములకలపల్లి నాగరాజు , ఆదూరి కార్తీక్ , మామిడి ఎల్లమ్మ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని రాములు గారు, వక్కవంతుల మట్టపల్లి రావు గారు, యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని జగన్, గ్రామ పెద్ద కామళ్ళ మార్క్స్ గారు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభలో చర్చించి, ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని సభలో పేర్కొన్నారు.

# అన్నారంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

## సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి.

**తుంగతుర్తి మన సాక్షి జూన్ 8.**





తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకో నుటకు ఈరోజు గ్రామంలో కొన్ని వార్డులలో ముఖ్యమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో నూతనంగా గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి గెలిచిననాడు నుండి ప్రభుత్వం నిధులు లేకున్నా తన సొంత నిధులతో ఎన్నో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని ఆయన గ్రామ ప్రజలకు గ్రామ సభలో తెలియపరుస్తూ గ్రామాన్ని నేను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతానని గ్రామ ప్రజలకు అభయమించారు.పట్టుదలతో ఎప్పుడు లేని విధంగా గ్రామ శాంతి భద్రతల పరిరక్షణ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని 12 ప్రధాన చౌరస్తాల యందు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో భాగంగా బీసీ కాలనీలో గద్దెల వద్ద బోర లింగయ్య యాదవ్3 వ, వార్డు సభ్యులు మరియు 8 వ,వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు సూచనల మేరకు బోరింగ్ చౌరస్తా మరియు బస్టాండ్ చౌరస్తాల యందు ఏర్పాటు చేయడంలో పాల్గొనడం జరిగింది. ఇంతటి గొప్ప అభివృద్ధి కార్యసాధకుడు సర్పంచి శ్రీనివాస రెడ్డి కి గ్రామపంచాయతీ వార్డు సభ్యుల తరఫున,గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ స్వచ్ఛంద సేవ చేసే యువజన సంఘాలు సహకరించడం జరిగిందన్నారు.

# విద్యుత్ సర్క్యూట్ తో పాడి ఆవు మృతి

**పెన్ పహాడ్ జూన్ 8 మన సాక్షి:**



మండల పరిధిలోని దోసపాడు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటిలో విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన జరిగినది పాడి యజమాని ఒగ్గు మమత భర్త రఫీ తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున రెండు గంటలకు వీదురు గాలులు, వర్షం వలన ఇంటిలోని సర్వీస్ వేరు తెగి పాడి ఆవుపై పడడంతో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందిందని పాడి ఆవు విలువ 50 వేలు ఉంటుందని బాధ్యురాలు తెలిపినారు ప్రభుత్వం నుండి నిరుపేద కుటుంబమైన మమ్ములను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాధికారులను వేడుకున్నారు..

## ఎన్జీ కాలేజీ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షునిగా నాగరాజు

**కనగల్ జూన్ 8, మన సాక్షి:**



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాల బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కనగల్ మండలం పర్వతగిరికి చెందిన నీలకంఠం నాగరాజు ఎన్నికైనట్లు ఆయన సోమవారం ఒక ప్రక్కనలో తెలిపారు. నియామక పత్రం అందజేసిన జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నల్ల మధు యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు చొక్కల చరణ్ తేజ, అనుముల మనోజ్, పాలకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడులో మెడికల్ క్యాంపు

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**



స్ఫూర్తి సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో పొనుగోడు గ్రామంలో శాంట్ జోసెఫ్ స్కూల్ లొ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క క్యాంప్ లో 350 మంది పాల్గొన్నారు అని ఆ సంస్థ సెక్రెటరీ ముప్పాళ్ళ దయాకర్ తెలపడం జరిగినది ఈ యొక్క క్యాంప్ ద్వారా జనరల్ చెకప్ లు , రక్త పరీక్షలు, దంత పరీక్షలు ఈసీజీ ఎక్రే మరియు కంటి పరీక్షలు నిర్వహించి 88 కళ్ళద్దాలు మరియు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది, యువత చురుకుగా పాల్గొని ప్రోగ్రామ్ ను విజయవంతం చేసినారు,

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి.

**కేతేపల్లి 0 8 మనసాక్షి.**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జూన్ 12న తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు జరుగుతాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మరయ్య అన్నారు.

కేతేపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీ కూలీల హక్కుల రక్షణకై పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు . ఈ మహాసభలలో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన ఆందోళనలు సమీక్షించి భవిష్యత్ మూడు సంవత్సరాల పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావలసిన ఆవశ్యకత మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు పని ప్రదేశాలలో ప్రమాదాలు పనిముట్లు పంపిణీ కోసం పట్టణ ప్రాంతాలలో ఉపాధి వర్తింప చేయడం కోసం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కేతపల్లి మండల అధ్యక్షులు చౌగొని నాగయ్య, వంగూరి వెంకన్న, గుండాల పుల్లమ్మ, వీరబోయిన సొదయ, రవి, గుండాల వెంకన్న, మారగోని శివ, తదితరులు పాల్గొన్నారు.

# రాయిని గూడెంలో గ్రామ సభ

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**






గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామంలో 99ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీలు, పర్యావరణం ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు.గ్రామస్తులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో స్రవంతి ఏ ఈ ఓ జిపిఓ గోపయ్య గ్రామ కార్యదర్శి సునీత , వార్డు సభ్యులు గుండు లక్ష్మమ్మ గురవయ్య అమరావతి తిమోతి రాజు గుండు ఉషారాణి పిడమర్తి ఈశ్వరమ్మ అమరారపు పీటర్ కాంపాటి రాజు, అంగన్వాడీ టీచర్స్ నాగమణి కలమ్మ వివో ఏలు గుండు అంజమ్మ గుండు అన్నపూర్ణ డాక్టర్ గారు ఆశా వర్కర్లు సంఘం వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభలో చర్చించి, ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని సభలో పేర్కొన్నారు.

# 10న సిపిఐ కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**దామరచర్ల జూన్ 08 మన సాక్షి :**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నాయని నరేంద్ర మోడీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను అధికంగా పెంచి పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి సమావేశం కామ్రేడ్ డి లింగా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ఈనెల 10వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు ఇప్పటికీ ఆరు సార్లు పెంచడంతో సామాన్య ప్రజలకు గుదిబండగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధరలు పెరగకుండానే నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి ఇష్టం వచ్చినట్లుగా డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలపై పెను భారం పడిందన్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఒక్క లీటరు పెట్రోల్ 74 రూపాయలు ఉండగా నేడు అది మూడంకల సంఖ్యకు చేరిందన్నారు. డీజిల్ పెట్రోల్ ధరలు పెరగటం వలన ప్రజలు వాడుకునే నిత్యావసర వస్తువుల సరుకులపై విపరీతంగా ప్రభావం పడిందన్నారు. దాంతో పాటు రైతులు ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయం సేద్యం చేస్తుంటే.రెండింతలుగా పెట్టుబడి పెరిగిందని వారన్నారు.

రైతు కొనే అడుగు పిండి ఒక బస్తాకు 300 నుంచి 400 రూపాయలు పెంచడం వలన దాంతోపాటు యూరియా ఆన్లైన్లో యాప్ ద్వారా బుకింగ్ చేయాలంటే 60% రైతులకు ఆ యాప్

గురించి అవగాహన లేకపోవడంతో రైతులు యూరియా గురించి అవస్థలు పడుతున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదిక పైన ఆ యాప్ ని రద్దుచేసి రైతులకు అధికారుల ద్వారా నేరుగా యూరియా

అందించాలని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ సహాయ కార్యదర్శి డి శాంత మండల సమితి సభ్యులు జమ్ముల కోటయ్య భాగం శేషయ్య జి శ్రీనివాస్ రెడ్డి పి లక్ష్మయ్య వెంకన్న వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడి నియంత్రకు చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి. జూన్ 8 మనసాక్షి.**



ఈనెల 15 నుండి 2026-27 విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున చింతపల్లి మండల పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక ఫీజుల వసూళ్ళకు పాల్పడకుండా ముందస్తుగానే విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్కూల్ యూనిఫాం, పుస్తకాలు పాఠశాల ఆవరణలో అమ్ముతూ విద్యార్థుల తల్లి,దండ్రులకు ఆర్థికభారం కాకుండా మండలంలోని ప్రైవేట్ పాఠశాలలపై ముందస్తుగా తగిన చర్యలు తీసుకావాలని, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యా వ్యాపారంగా భావిస్తూ నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులను పట్టిపీడిస్తున్నారని ఆవేదన వ్యక్తపరచారు. అదేవిధంగా ట్రైనింగ్ లేని అధ్యాపకులను నియామకం చేసుకొని తక్కువ వేతనాలు అందిస్తూ వేతన చట్టప్రకారం చెల్లించకుండా వెట్టి చాకిరి చేసుకుంటున్నారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ పాఠశాలపై కఠినమైన చర్యలు విద్యాశాఖ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు . విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఫీజుల దోపిడి నియంత్రణ కమిటీని ఏర్పాటుచేసి విద్యార్థుల భవిష్యత్ కోసం పాటుపడాలని, విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్గనైజింగ్

సెక్రటరీ షేక్ షంషుద్దీన్, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తేనేపల్లి తండాలో ప్రజా పాలన

**గుర్రంపోడు, జూన్ 08,మన సాక్షి :**



గుర్రంపోడు మండలం తేనేపల్లి తండా గ్రామ సర్పంచ్ రజిత -డాక్టర్ జవహర్ లాల్ మార్గదర్శకత్వంలో గ్రామం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ, తండాను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వారు చేస్తున్న కృషిని స్థానికులు కొనియాడుతున్నారు. ఇందులో భాగంగానే గుర్రంపోడు మండల పరిధిలోని తేనేపల్లి తండాలో 99వ 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని సర్పంచ్ రజిత - డాక్టర్ జవహర్ లాల్ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు.తండాను పచ్చదనంతో నింపాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ రజిత మరియు డాక్టర్ జవహర్ లాల్ స్వయంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా మరియు అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామస్తులదేనని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.మౌలిక వసతుల కల్పన:అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ, మౌలిక వసతుల కల్పనకు సర్పంచ్ రజిత, డాక్టర్ జవహర్ లాల్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాత్‌రూమ్ నిర్మాణ పనులకు వారు ముగ్గు పోసి అధికారికంగా శంకుస్థాపన చేశారు. నిధుల కొరత ఉన్నా వెనకడుగు వేయకుండా, తండాలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారు చేస్తున్న మంచి పనులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సేవోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అటవీ శాఖ అధికారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ , ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పంచాయతీ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్పంచ్ రజిత - డాక్టర్ జవహర్ లాల్ నాయకత్వంలో జరుగుతున్న ప్రగతి పనులను మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు, పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. తండా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సర్పంచ్ రజిత, డాక్టర్ జవహర్ లాల్‌లకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.....



**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 4, డీపీఓ 3, మున్సిపాలిటీ 3 మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 77 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పి డి సన్యాసయ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, పిడి హౌసింగ్ సిద్ధార్థ్, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

# ట్రాక్టర్ పై నుంచి జారిపడి వ్యక్తి మృతి

**తుంగతుర్తి మన సాక్షి జూన్ 8.**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనినాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామం వద్దట్రాక్టర్ పై నుంచి జారిపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన నాగారం మండలం ఈటూరు లో ఆదివారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం.. ఈటూరు గ్రామానికి చెందిన బొబ్బిలి లింగస్వామి (33) గ్రామం నుంచి ఎస్సారెస్పీ కాల్వ వద్దకు ట్రాక్టర్పై వెళు ్తుండగా.. ప్రమాదవశాత్తు జారి ట్రాక్టర్ పైనుంచి కిందపడ్డాడు. దీంతో లింగస్వామి తలకు బలమైన గాయం కావడంతో అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమా రులు ఉన్నారు. మృతుడి భార్య ఉష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాగారం ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లి జాతర



**మిర్యాలగూడ, జూన్ 08, మన సాక్షి :**

గంగమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకలు యాదవుల ఆరాధ్య దైవం, లక్ష్మీ స్వరూపిణి అయిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో మరియు దామరచర్ల మండలం తాళ్ళవీరప్ప గూడెం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్న గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి సర్పంచులు, యాదవ సంఘం ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొత్త నీటి శుద్ధి కేంద్రానికి వేలం



**వెల్దండ జూన్ 08 మన సాక్షి:**

వెల్దండ మండలం కొత్ర గ్రామపంచాయతీకి సంబంధించిన నీటి శుద్ధి కేంద్రానికి వేలం పాట నిర్వహించారు.ఇంతక ముందు గ్రామపంచాయతీకి ఒక రూపాయి ఆదాయం లేకుండా నడిపిస్తున్న నీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం కొత్ర సర్పంచ్ శారద అధ్యక్షతన గ్రామ పంచాయతిలో నిధులు సమాకూర్చే విధానంలో భాగంగ గ్రామ పంచాయతీ తీర్మానం చేసి బహిరంగ వేలం వేయడం జరిగింది. ఇందులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గోని వేలంలో పాట పడటం జరిగింది. వేలం పాటలో అదే గ్రామానికి చెందిన భోగరాజు ఆంజనేయులు రూ. 1. 25. లక్షలకు దక్కించుకోడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ కు విధించిన షరతులను పాటించి, గ్రామ ప్రజలకు శుద్ధ మైన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి, అలివేల, కృష్ణయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచస్థాయి నగరంగా హైదరాబాద్

కమిటీ వేశాం. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో భవిష్యత్తు తరాలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.తెలంగాణ నుంచి 8 మంది భాజపా ఎంపీలను పంపిస్తే మోదీ ప్రధాని అయ్యారు. మరి ఆ ఎంపీలు తెలంగాణకు ఏం తీసుకొచ్చారు. రెండేళ్లలో ఏం చేయలేదని నన్ను అంటున్నారు.. మరి మీరేం చేశారు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుపుల్ల పెట్టారు. సబర్మతి, గంగా, యమున నదులను ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అన్నారు. మూసీ ప్రక్షాళనకు సహకరించమని భాజపా ఎంపీలు మోదీని అడిగారా12 ఏళ్లుగా మోదీ ఏం చేశారో? రెండేళ్లు సీఎంగా నేను ఏం చేశానో చర్చకు సిద్ధం. గాజులరామారంలో వంద ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.రాయదుర్గం టు నియోపొలిస్.రాయదుర్గం నుంచి నియోపొలిస్ వరకు మెట్రో రైలును విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న సీఎం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే లక్ష లైట్ , మిగతా ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, పేదలు కూడా నగర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా వారికి ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విడిపించుకుని భవిష్యత్తు అభివృద్ధి అవసరాలకు వినియోగిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ కూడా అందిస్తున్నామని తెలిపారు.పదేళ్ల కేసీఆర్ పాలన, 12 ఏళ్ల మోదీ పాలనలో తెలంగాణకు ఏం లభించిందనే అంశంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం సవాల్ విసిరారు. గతంలో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయకపోయి ఉంటే నేడు హైదరాబాద్ స్థాయికి చేరుకునేది కాదన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణం, పేదలకు ఇళ్లు, మెరుగైన విద్య, వైద్య సేవల కల్పన ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సీఎం తెలిపారు. రాబోయే 24 నెలల పాటు రోజుకు 18 గంటలు కష్టపడి రాష్ట్రంలోని అన్ని కీలక అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు.





# నల్గొండలో దారుణం.. తండ్రి, కొడుకులు మృతి..!

**నల్గొండ, జూన్ 09, మన సాక్షి, :**

నల్గొండ జిల్లా కేంద్రంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. తండ్రి, కొడుకులు మృతి చెందారు. ఈ సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన పబ్బతిరెడ్డి లింగారెడ్డి (44) విద్యుత్ శాఖలో పని చేస్తూ నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో కనకదుర్గ కాలనీలో నివాసం ఉంటున్నారు. అతని భార్య హైదరాబాదులో ఇంటర్ చదువుతున్న పెద్ద కుమారుడు ప్రశాంత్ రెడ్డి ని చూసేందుకు సోమవారం ఉదయం వెళ్ళింది. కాగా లింగారెడ్డి తన స్వగ్రామమైన అప్పాజీపేటకు వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి లింగారెడ్డి భార్య కవిత హైదరాబాదు నుంచి వచ్చేవరకు ఇంటిలో లింగారెడ్డి, చిన్న కుమారుడు ప్రణీత్ రెడ్డి (14)ఇద్దరు మృతి చెంది ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. కాగా ప్రణీత్ రెడ్డి తలపై తీవ్రమైన గాయాలు ఉన్నాయి. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో కొడుకును హత్య చేసి తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానికులు భావిస్తున్నారు. కాగా మృతుడి తండ్రి సత్తిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా !

ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్పమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు.

# కేంద్రీయ ఎరువుల వాడకం పై అవగాహన




**మిర్యాలగూడ, జూన్ 8, మన సాక్షి :**

కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని కొత్తపేట గ్రామంలో కేత్ బచావో అభియాన్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే చంద్రశేఖర్ సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన, భూసార పరీక్షలపై అవగాహన, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, వరిలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం పాటించడం వల్ల కలిగే లాభాలను, నేల యొక్క లక్షణాలను పెంపొందించేందుకు రైతులు చేయవలసిన పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ అధికారిని ఋషింద్రమని, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారి పార్వతి పాల్గొన్నారు. అనంతరం మట్టి నమూనాల సేకరణను ఏ విధంగా తీయాలో రైతులకు విశదీకరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి




**సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్**

**హన్వాడ, జూన్ 08, మన సాక్షి**

: హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుముడాల దీప్తి రఘురాం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి సర్పంచ్ దీప్తి రఘు రాం గౌడ్ వివరించారు.గ్రామంలోని ప్రతి చిన్నారి పాఠశాలలో చేరి విద్యాభ్యాసం కొనసాగించాలని, విద్య ద్వారానే వారి భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తృణమూల్ నేత జంగీర్ ఖాన్ అరెస్ట్

కోల్‌కతా:: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కలవరం సృష్టించిన తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత జహంగీర్ ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత కొన్ని రోజులుగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్న ఆయన్ను పశ్చిమ బెంగాల్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సోమవారం తెల్లవారు జామున వ్యూహాత్మకంగా అదుపులోకి తీసుకుంది. దేశం దాటి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా నేపాల్ సరిహద్దు ప్రాంతంలో నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఎస్టీఎఫ్ అధికారులు ఆయన ఆట కట్టించారు. జహంగీర్ ఖాన్‌పై బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా ఫాల్తా పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 క్రిమినల్ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా ఓటర్లను భయభ్రాంతు లకు గురిచేయడం, భూఅక్రమణలు, మహిళలను వేధించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. తనపై నమోదైన వరుస కేసుల్లో పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని జహంగీర్ ఖాన్ గతంలో కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. మే 18న కోర్టు ఆయనకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నప్పటికీ, తాజాగా ఆ రక్షణను న్యాయస్థానం ఉపసంహరించుకుంది. కేవలం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయనో, లేదా దీని వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందనే పిటిషనర్ వాదనల ఆధారంగా క్రిమినల్ కేసుల్లో రక్షణను పొడిగించలేమని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే తన క్లయింట్‌పై కావాలనే వరుస కేసులు పెట్టారని, ఇదంతా రాజకీయ పగతో జరుగుతున్న వేధింపులని జహంగీర్ ఖాన్ తరఫు సీనియర్ న్యాయవాది కిషోర్ దత్తా కోర్టులో వాదించారు. అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ ఈ వాదనను గట్టిగా వ్యతిరేకించారు. మే 21న ఫాల్తా నియోజకవర్గంలో జరిగిన రీ-పోలింగ్‌లో ఖాన్ పాల్గొనేందుకు మాత్రమే గతంలో కోర్టు రక్షణ ఇచ్చిందని, మే 24న ఫలితాలు కూడా వచ్చేసినందున ఇక ఆ ప్రొటెక్షన్‌ను పొడిగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాగా, ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీ-పోలింగ్ సమయంలో బెంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గట్టి షాక్ ఇస్తూ జహంగీర్ ఖాన్ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు.

# పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

**మేడ్చల్ మల్కాజిగిరి జూన్ 8 మన సాక్షి**

పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్. రాష్ట్ర ముఖ్యమంత్రి 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదించాలని నిర్ణయము సరియైనది కాదని బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అనేది అందని ద్రాక్షగా మారనున్నదని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ ల లక్ష్మణ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము కార్పొరేట్ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేయడానికి కృత నిశ్చయం తో ఉందని అర్థమవుతుందని ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి డ్రాప్ అవుట్ విద్యార్థులను పెంచే విధంగా ఉందని, ప్రభుత్వం ఇప్పటికైనా పాఠశాలల మూసివేత ఆపకపోతే బడుగు బలహీన వర్గాల నుండి వ్యతిరేకత తీవ్రంగా ఉంటుందని, పిల్లలకు అధిక ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో తల్లిదండ్రు ఉన్నారు. విద్య అనేది బడుగు బలహీన వర్గాలను చైతన్యం పెంపొందించి వారి అభివృద్ధికి తోడ్పడుతుంది. కావున ప్రభుత్వము కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాన్ని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్



పూర్తి గా వ్యతిరేకిస్తున్న దని తెలిపారు. భవిష్యత్తులో నిరాక్షరాస్యులు, డ్రాపౌట్స్ పెరిగే విధంగా ఉందని ముఖ్యమంత్రి ప్రతి మూసివేసిన పాఠశాలల ను తెరిపిస్తానని గతంలో తెలిపారు. అందరికీ అందుబాటులో పాఠశాల ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపి ప్రస్తుతం 27 వేల పాఠశాలలో 4 వేలకు కుదించి ప్రభుత్వ నిర్ణయం వల్ల నిరుద్యోగులు ఇటు ఉద్యోగులు తీవ్ర వ్యతిరేకిస్తున్నారు. కావున ప్రభుత్వం పునరాలోచించి పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# శ్రీ వాళీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం జూన్ 8 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో ని శ్రీవాళీశ్వర స్వామి ఆలయం లో సోమవారం స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మ వారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన పూజలను ఆలయ అర్చకులు తిన్నిలి స్వామి,అనిల్ స్వామి శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరణ,మహానివేదన, మంగళ నీరాజనం, మంత్ర పుష్ప పూజలను వేద మంత్రాలతో జరిపించారు, అననంతరం భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదం వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె ప్రారంభం

## ప్రారంభం కానున్న వ్యవసాయం పనులు

**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**



మృగశిర వచ్చింది అంటే చాలు, వాతావరణం ఒక్కసారిగా మారిపోతుంది. వర్షాకాలం ప్రారంభం అవుతుంది. అయితే అసలు మృగశిర కార్తె ప్రారంభమైన ఎన్ని రోజుల నుంచి వర్షాలు పడతాయి అనే విషయాన్ని ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.రోహిణి కార్తె సమయంలో విపరీతమైన ఎండలు ఉంటాయి. ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై, జూన్ 8న పూర్తి అవుతుంది, ఆ రోజు నుంచి మృగశిర కార్తె ప్రారంభం కాబోతుంది. మృగశిర కార్తెలో ఆకాశం మొత్తం మేఘాలతో నిండిపోతుంది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు వచ్చి, తొలకరి చినుకులు కురుస్తాయి.

ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై, జూన్ 8న పూర్తి అవుతుంది, ఆ రోజు నుంచి మృగశిర కార్తె ప్రారంభం కాబోతుంది. మృగశిర కార్తెలో ఆకాశం మొత్తం మేఘాలతో నిండిపోతుంది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు వచ్చి, తొలకరి చినుకులు కురుస్తాయి. తర్వాత భారీ వర్షాలు పడతాయి.ఇక మృగశిర కార్తె అంటే, సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని మృగశిర కార్తె అంటారు. ఈ సమయంలో తొలకరి చినుకులు పడటంతో రైతులు వ్యవసాయం పనులు మొదలు పెడతారు. దుక్కి దున్ని, విత్తనాలు నాటడం వంటి పనులు చేస్తుంటారు.అందుకే చాలా మంది రైతులు మృగశిర కార్తె కోసం చాలా ఆశగా ఎదురు చూస్తుంగారు. ఇక హిందూ పంచాంగం ప్రకారం, 2026 పరాభవ నామ సంవత్సరంలో సూర్యుడు జూన్ 8న మృగశిర కార్తెలోకి ప్రవేశించి, జూన్ 22 వరకు అక్కడే ఉంటాడు. జూన్ 23 మళ్లీ సూర్యుడు ఆరుద్ర నక్షత్రంలోకి సంచారం చేయడంతో ఆరుద్ర కార్తె ప్రారంభం అవుతుంది. ఇక ఆరుద్ర కార్తెలో వర్షాలు దంచికొడతాయి అంటారు.

అందుకే చాలా మంది రైతులు మృగశిర కార్తె కోసం చాలా ఆశగా ఎదురు చూస్తుంగారు.

మొదట అంటే జూన్ 8 నుంచి తొలకరి చినుకులతో వర్షాలు ప్రారంభం అవుతాయి. రెండో వారం నుంచి వానలు పడటమే కాకుండా, నైరుతి రుతుపవనాలు ఆకాశాన్ని చుట్టేసి, వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. ఆరుద్ర కార్తె నుంచి విపరీతంగా వర్షాలు పడతాయి. దాదాపు పొలం పనులు అన్నీ కూడా ఈ కార్తె వరకు పూర్తి అవుతాయి. ముఖ్యంగా రైతులు మృగశిర సమయంలో పొలం పనులు మొదలు పెట్టి విత్తనాలు నాటుతారు. ఎందుకంటే? ఈ సమయంలో వర్షం పడి విత్తనం పెడితే, పంట బాగా వస్తుందని వారి నమ్మకం.

# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం

**కంగ్టి, జూన్ 08, మన సాక్షి :-**



గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ అన్నారు. సోమవారం కంగ్టి మండల ముర్కుంజాల్ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనం మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. పరిశుభ్రంగా ఉంచడంలో పాటు ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవ్యత,ఉప సర్పంచ్ విజయ్ పాటిల్, గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ అంజన్నకు ఘనంగా జ్యేష్ఠాభిషేకం.

**జగిత్యాల జూన్ 8 మన సాక్షి**



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేక మహోత్సవం.జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# 10న కలెక్టర్ వద్ద ధర్నాకు వ్య.కా.సం మద్దతు

**సూర్యాపేట జూన్ 8 మనసాక్షి**




అధిక ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాంపాటి వెంకటయ్య తో కలిసి మాట్లాడారు.కేవలం మూడు నెలల వ్యవధిలో డోమెస్టిక్ సిలిండర్ 89 రూపాయల ధర పెరిగిందని, కమర్షియల్ సిలిండర్ ధర 2000 రూపాయల వరకు పెరిగిందని పెట్రోల్,డీజిల్ లీటర్లకు పది రూపాయలు పెంచి సామాన్య మానవులు బ్రతుకు చిద్రం చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్ కు కేవలం 72 రూపాయలు మాత్రమే మద్దతు ధరపెంచి రైతులు వాడే ఎరువులపై బస్తా ఒక్కింటికి 700 నుంచి 1000 రూపాయలు పెంచడం చూస్తుంటే వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ఆరోపించారు.పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అనేక కుట్రలు పన్నుతోందని రోజుకు రెండుసార్లు ఉపాధి పనిలో పాల్గొనాల్సిన రావడం రోజుకు రెండుసార్లు ఫోటో దిగాల్సి రావడం చూస్తుంటే పథకాలు ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వసిద్ధంగా ఉన్నదని అర్థమవుతుందని అన్నారు.

కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన చూస్తుంటే క్షేత్రస్థాయిలో బిజెపి ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉన్నదో అర్థమవుతుందని నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ విషయంలో ప్రభుత్వ అనుసరించిన విధానాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రజా సంఘాలుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**తుంగతుర్తి మన సాక్షి జూన్ 8.**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలోప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల పర్యిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని పాటిమిదిగూడెం ప్రాథమిక పాఠశాల ఆద్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నాయని. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, నాణ్యమైన ఉచిత విద్య, విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత నోట్, పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. తల్లీదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థుల అడ్మిషన్లను స్వీరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద, ఉపాధ్యాయులు వి.మల్లయ్య, అనిత, రజిత, సోనియా, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగారకుంట తండాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**పెన్‌పహాడ్, జూన్ 08 మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని పెద్దగారకుంట తండాలో బొడ్రాయి పండుగ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ ధరావత్ వసంత - శ్రీను ఆదేశానుసారం.. గ్రామ ఉపసర్పంచ్ బానోతు భిక్షం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బర్మావత్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ఈ క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.జూన్ 7 నుండి జూన్ 12 వరకు ఆరు రోజుల పాటు సాగే ఈ టోర్నమెంట్‌లో జిల్లా నుండి పాల్గొనదలుచుకున్న క్రీడాకారులు మరిన్ని వివరాల కోసం, రిజిస్ట్రేషన్ కొరకు బర్మావత్ నాగరాజును o91 90636 39224 అనే నెంబర్‌లో సంప్రదించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 12,000 (దాత బి. హనుమంత్), ద్వితీయ బహుమతిగా రూ. 8,000 (దాత డి. సూర్యం), తృతీయ బహుమతిగా రూ. 6,000 (దాత సర్పంచ్ వసంత శ్రీను), నాల్గవ బహుమతిగా రూ. 3,000 (దాత ఉప సర్పంచ్ భిక్షం) నగదు బహుమతులతో పాటు టీషర్ట్స్, క్రికెట్ కిట్లను (దాత నరసింహ నాయక్) అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బానోతు నరసింహ, బార్మావత్ లాలు, మాలోతు నరసింహ, మాలోతు సాయి, అనిల్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, స్థానిక యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గరిడేపల్లి గ్రామసభలో పోలీసుల సూచనలు

**గరిడేపల్లి జూన్ 9 మనసాక్షి**



ప్రజాపాలన-- ప్రగతిప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి మండలంలోని గానుగుబండ గ్రామసభలో పోలీసులు పాల్గొని ప్రజలకు అవగాహనకల్పించారు. పోలీసుల ముఖ్య సూచనలు:రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి తెలియని వ్యక్తులకు ఓటిపి లు, బ్యాంకు వివరాలు చెప్పకూడదు గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలిఅని మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రజల భద్రతే మా లక్ష్యం పోలీసుల సూచనలు, పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత.గరిడేపల్లి గ్రామసభలో పోలీసుల అవగాహన కార్యక్రలో రోడ్డు భద్రత -- సైబర్ నేరాలపై ప్రజలకు సూచనలుప్రజల భద్రత కోసం పోలీసుల కీలక సందేశంఅప్రమత్తతే రక్షణ గ్రామసభలో పోలీసుల అవగాహననేరాల నివారణకు ప్రజల సహకారం అవసరం: పోలీసులు తెలియజేశారు

# పెన్ పహాడ్ మండలంలో గ్రామ సభలు

**పెన్‌పహాడ్, జూన్ 8 మన సాక్షి:**




పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని మోర్సకుంట తండా, మాచారం, నాగుల పహాడ్, నారాయణ గూడెం, ఎన్ అన్నారం, లింగాల గ్రామాల్లో ఈ సభలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మోరుసకుంట తండా గ్రామ సర్పంచ్ భూక్య లింగమ్మ హుస్సేన్, మాచారం గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీను, నాగుల పహాడ్ గ్రామ సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రగతి ప్రణాళికల రూపకల్పన, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజాపాలన లక్ష్యాల ప్రాధాన్యతను వారు ప్రజలకు వివరించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులుగా వ్యవహరించిన ఎంపీడీవో ఏ జానయ్య, తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ నకిరేకంటి రవి, ఎంపీఓ బీస్ రాజేశ్వర్, పశువైద్యాధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని గ్రామసభల నిర్వహణను పర్యవేక్షించారు అలాగే ఏపీఓ రవి, ఏపీఎం అంజయ్య, ఏవో అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయ్, వెంకటలక్ష్మి, సందీప్, శ్రవణ్, నరేష్, జానయ్య సహా వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగులను వేదిస్తున్న కూటమి ప్రభుత్వం

## మదనపల్లె వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**రామసముద్రం జూన్ 8 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా వికలాంగుల పింఛను దాటి వేయడం కూటమి ప్రభుత్వం సదరన్ స్లాట్ బుకింగ్ లేకుండా బ్లాక్ చేయడంతో వికలాంగులు సర్టిఫికేట్ల కోసం నానా పాట్లు పడుతున్నారని మదనపల్లె వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కూటమి ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే అంశంపై మదనపల్లె దేశాయ్ ఫంక్షన్ హాల్లో వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వైస్సార్సీపీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, యువజన ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, సీపీఐ నాయకులు కృష్ణప్ప, సీపీఐ ప్రతినిధి మురళి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ, జింక వెంకటచలపతి,ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సయ్యద్ రెహామాన్ హాజరైనారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ దురాగతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. అందరూ ఆసక్తిగా తిలకించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చి హామీల ప్రతుల అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తు కాగితలు అనే రీతిలో చంద్రబాబునాయుడు పాలన వుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారని విమర్శలు గుప్పించారు. సదరన్ సర్టిఫికేట్ల కోసం వికలాంగుల బాధలు అన్ని, ఇన్ని కావు అన్నారు. సదరన్ స్లాట్ బుకింగ్ సర్వర్లు బ్లాక్ చేయడంతో స్లాట్ బుక్ కావడం లేదని, దీంతో వికలాంగులు పింఛను పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు పింఛను ఇవ్వకుండా ఎగ్గొట్టడానికే ఈ విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి



వచ్చిన చంద్రబాబు నాయుడు నేడు ఆ హామీల గురించి మాట్లాడటానికే వెనుకాడుతున్నారని పేర్కొన్నారు. జింకా చలపతి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసి, పేదల జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క ప్రధాన హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేని ఈ ప్రభుత్వం నైతికంగా అధికారంలో కొనసాగే హక్కును కోల్పోయిందని అభిప్రాయపడ్డారు. సీపీఐ ప్రతినిధి మురళి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కుతూ కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సయ్యద్ రెహామాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి, నేడు అదే ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్షంగా వైస్సార్సీపీ చేపట్టిన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. 12 వతేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" ర్యాలీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని సమావేశం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్. రెడ్డి, నాయకులు రాజేంద్ర నాయుడు, కేశవ రెడ్డి, ఆర్ఐ రమణా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మస్తాన్ ఖాన్, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వెలుగు చంద్ర, బీరంగి రేవతి, వినూత బాయి, రేణుక, రాధాకృష్ణ, సురేంద్ర, జయభారత్ రెడ్డి, శేఖర్ రెడ్డి , సురేంద్ర, ఆవుల మల్లికార్జున, ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, ఎన్‌కె ఇర్ఫాన్, ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, మధు, శీలం రమేష్, కొత్తపల్లి మహేశ్, ఎస్.ఇర్ఫాన్, శారదా రెడ్డి, శ్యామల, అపర్ణ, నాగమణి , ధనలక్ష్మి, మంజుల, అమ్మా జాన్, మేరీ, బండపల్లి వెంకటరమణ, యూనస్ , తాజ్ భాషా, అబ్దుల్లా, శరత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, నాగరాజా రెడ్డి, రమణ, వడిగల శ్రీకాంత్, చరణ్, షేక్ జబి, తాజ్ భాషా, కోటూరు ఈశ్వర్, మహమ్మద్ ఖాన్, విష్ణువర్ధన్ రెడ్డి, జివి. ప్రసాద్, ఎం.ఫిర్దౌస్ ఖాన్, మజ్జిగ కేశవ యాదవ్, ఆవుల విశ్వనాథ్, చీకలబైలు చంద్ర, చలపతి, సత్తార్,
తాళే సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్ రెడ్డి, సమద్, సాధిక్, భాను, మహేశ్ వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14న ఉచిత కంటి వైద్య శిబిరం.

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**

ఈనెల 14న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఈనెల 14న నారాయణపేటలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. మోహాశిన్ ఏ ఆజం ఫౌండేషన్ మహబూబ్ నగర్ శాఖ, శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి కంటి శుక్లాల ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ తరపున అబ్దుల్ రహీం మహమ్మద్, మునీర్ మహమ్మద్, సాజిద్ సద్రుద్దీన్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 26 ఫిర్యాదులు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన

**రామసముద్రం జూన్ 8 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా సైబర్ నేరాలు పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హృషికేశవరెడ్డి సూచించారు. సోమవారం రామసముద్రంలో ఆయన మహిళలకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ఓటిపి లు, యాప్, సోషియల్ మీడియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు తెలియని నెంబర్ ల నుంచి ఫోన్ కాల్ వస్తే వారికి పూర్తి సమాచారం ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ లో రిక్వెస్ట్ లు పెడితే అనుమతించారాదన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలు ఎక్కరాదని తెలిపారు. మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హృషి కేశవరెడ్డి,ఎఎస్ ఐ వరప్రసాద్, సిబ్బంది నందగోపాల్, భరత్, మహ్మద్ బాషా, యోగేంద్ర, రఫి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలను పరిష్కరించాలని రాస్తారోకో

**నాచారం,జూన్08,మన సాక్షి:**




తమ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించారని నాచారం డివిజన్ భవాని నగర్ కాలనీవాసులు తీవ్రంగా మండిపడ్డారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భవాని నగర్ లో కాలనీ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాలని వాసులు రాస్తారోకో నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలోని పలు రోడ్లలో డ్రైనేజీ పైపులైన్లు వేసి రోడ్లు వేయడం మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు చోట్ల నాణ్యత లేని డ్రైనేజీ లైన్స్ పనులు చేయడంతో పగిలిపోయిన మ్యాన్ హోల్స్ దర్శనమిస్తున్నాయని అన్నారు. డ్రైనేజీ పైప్ లైన్స్ వేసి రోడ్లు వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఏర్పాటు చేస్తామన్న మహిళా భవన్ శంకుస్థాపనకే పరిమితమయ్యిందని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులుకు ఎన్నిసార్లు విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వం కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతుందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించకపోతే కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఆందోళనకి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సి.వినోద, సి.కృష్ణా రెడ్డి, బి.హరినాథ్ రెడ్డి, ఆనంద కుమార్, అభిషేక్ గౌడ్, ఎస్.సురేందర్, రాయుడు, శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సాంబశివరావ్, రాములు, తోట రమేష్, కాళిదాస్, గోల్డ్ రమేష్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, వెంకటేష్, భాస్కర చారీ, మధుసూదన్ రెడ్డి, సత్యలక్ష్మి, రాజ్యలక్ష్మి పలువురు కాలనివాసులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కంగ్టి, జూన్ 08, మన సాక్షి :-**



జూన్ 15 నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరం 2026-27కు కంగ్టి మండల మూడు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహించడానికి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఎంపిక చేసిన తడ్కల్, నాగుర్ బీ, తుర్కవడగాం,పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో ప్రతి పాఠశాలకు ఒక ఇన్స్ట్రక్టర్ (బోధకులు) ఇంటర్మీడియట్, ఒక ఆయా పోస్టుకు ఏడవ తరగతి మహిళా అభ్యర్థులు నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో రహీమొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 09 నుంచి 13వ తేదీలోపు మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో సూచించారు.

# సీ.సీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రామసముద్రం జూన్ 8 మనసాక్షి**

రాజంపేటనియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.
సోమవారం రాజంపేట మండలం,వరదయ్యగారి పల్లె గ్రామం నందు పర్యటిస్తూ కృష్ణ మందిరం సీ.సీ రోడ్ల నిర్మాణానికి భూమిని పూజ చేసి పనులను జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు.
అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మందిరం సిసి రోడ్ల నిర్మాణానికి రూ.10,00,000 మంజూరు చేయించామన్నారు.అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని చమర్తి ధీమా వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్



గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,కో క్లస్టర్ ఇంచార్జ్ సతీష్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెక్కో మల్లికార్జున నాయుడు,సీనియర్ నాయకులు పత్తిపాటి రవి,మేకా నరసింహులు,బ్రాహ్మణ పల్లె సాంబశివ నాయుడు,కేసి
నాయుడు,యోగి, శరత్ మారుతూ, యోగి హరి, హరి సుబ్బ నరసయ్య,టి . గురవయ్య,పి.నాగార్జున ఎంపీటీసీ,సింగన వెంకటయ్య, కే రామ్మోహన్, కే సుబ్బరాయుడు స్వామి, పి చంద్రయ్య సి నరసయ్య, పి రమేష్ కె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వీఆర్వోలు తహసీల్దార్ వినతి

**రామసముద్రం జూన్ 8 మనసాక్షి**
**అన్నమయ్య జిల్లా**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీఆర్వోల సంఘం పిలుపు మేరకు మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం తహసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ కు వినతిపత్రం సమర్పించారు. తీవ్ర పనిభారంతో ఆత్మహత్య చేసుకున్న వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీఆర్వో, వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించి ఖాళీలను భర్తీ చేయాలని, సంబంధం లేని శాఖల పనుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలపై చర్చించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ జూన్ 8 మన సాక్షి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన సోమవారం కావడం, మరోవైపు వేసవి స్కూల్, కాలేజీ సెలవులు ముగుస్తుండటంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.?భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు, రుద్రాభిషేకం, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన వంటి వివిధ రకాల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు.?వర్షాల నేపథ్యంలో ఈఓ ప్రత్యేక చర్యలు, క్షేత్రస్థాయి పరిశీలనగత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ఈఓ శ్రీమతి రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి?పారిశుధ్యం (సానిటేషన్), ఆలయ పరిసరాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోకుండా తక్షణమే క్లీన్ చేయించారు. దోమలు, ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్,
ఫినాయిల్ చల్లించి, ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా నీటితో కడిగించారు.దర్శన లైన్లు, కోడె మొక్కుల లైన్లు, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శన క్యూలైన్లను క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూశారు.త్రాగునీటి వసతి, వర్షం పడుతున్నప్పటికీ భక్తులకు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.వేసవి ముగింపు, వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బందిని ఈఓ నిరంతరం అలర్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ భాస్కర్ శర్మ, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడిడు పిల్లలను బడిలో చేర్పించాలి

**కంగ్టి, జూన్ 08, మన సాక్షి :-**

బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు సంగ్ శెట్టి అన్నారు. సోమవారం కంగ్టి మండల దెగుల్ వాడి గ్రామంలో పాఠశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. సన్న బియ్యంతో భోజనం , రెండు స్కూల్ యూనిఫారాలు ఉచితంగా పాఠ్య,నోటు పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య పాల్ సుందర్ రాజ్ ,అనిత ,రేణుక కార్యదర్శి నవీన్ కుమార్ విద్యార్థులు ఉన్నారు.



# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

**గోదావరిఖని జూన్ 8 మన సాక్షి**



ప్రజా ప్రతినిధులు , అన్ని విభాగాల అధికారులు , సిబ్బంది ,ఆర్ పి లు సమన్వయంతో పని చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1. 2,3,4, 24,25,26,27,28,29,30,31,32,33 , 34 డివిజన్ లకు సంబంధించిన క్లస్టర్ లెవెల్ వార్డు సభ ఎన్ టి పి సి పిటీఎస్ లోని కాకతీయ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు అందేలా చూడాలని అన్నారు. నగరాన్ని స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఎం ఎల్ ఏ ,మేయర్ తో సహా వార్డు బాట పట్టడం జరిగిందని అన్నారు. గత రెండు నెలలుగా ఉదయం 6 గంటలనుండి వార్డుల్లో తిరుగుతూ స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు.రాబోయే వర్షాకాలంలో ఏ విపత్తు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రుతుపవనాల ప్రభావానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. వరదలు రాకుండా నీళ్లు సాఫీగా ప్రవహించేలా కాలువల్లో పూడిక తొలగించామని అన్నారు.రోడ్లపై గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీళ్లు ఎక్కడా నిలువ ఉండ కుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శిథిలావస్థకు చేరిన కట్టడాలు తొలగిస్తామని అన్నారు.అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి నీళ్ల కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని సూచించారు.దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించి 2016 నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా విభజించాలని కోరారు. తడి చెత్త,పొడి చెత్త,సానిటరీ చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులను వేర్వేరుగా విభజించి ఇవ్వాలనే అన్నారు.సర్ లో భాగంగా ఓటరు జాబితా మాపింగ్ ప్రక్రియ జూన్ 15 వరకు పూర్తి చేయాలని అన్నారు.వరద ప్రభావం నివారించడానికి అలాగే భూ గర్భ జలమట్టం పెరగడానికి నీటి కన్జర్వేషన్ చర్యలు చేపట్టి ఇంకుడు గుంతలు నిర్మించాలని అన్నారు. అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. విద్యుత్ శాఖకు సంబందించి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎసిపి ముదుత రమేష్ అరైవ్ అలైవ్ , ట్రాఫిక్ నిబంధనలు వివరించడంతో పాటు తల్లి దండ్రులు తమ పిల్లల అలవాట్లపై నిఘా ఉంచాలని సూచించారు. డి సి పి రాంరెడ్డి మాట్లాడుతూ .మహిళల రక్షణ కొరకు పోలీస్ విభాగం చేపట్టిన చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి అతుల్య, ఐసిడిఎస్ సిడిపిఓ అలేఖ్య పటేల్, పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమీషనర్ సంపత్ , ఎ సి పి శ్రీహరి, పోలీస్ , రెవిన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలి

**చిన్న గూడూరు, జూన్ 08 మన సాక్షి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచి, విద్యాభివృద్ధికి తోడ్పడాలని గుండంరాజుపల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్ పిలుపునిచ్చారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన ఉపసర్పంచ్ చిలువేరు శైలజ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాదని, గ్రామంలోని ప్రతి బాలబాలిక విద్యకు దూరం కాకుండా చూడడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ అశోక్ వార్డ్ నెంబర్లు గారు అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆశా వర్కర్స్ మహిళా సంఘాలు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో కేంద్ర మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం

**గోదావరిఖని జూన్ 8 మన సాక్షి**



నీట్ – 2026 పరీక్ష పత్రం లీక్, ఎస్ ఎస్ సి జీడి పరీక్షా నిర్వహణలో లోపాలను నిరసిస్తూ ఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ఎస్ య ఐ అధ్యర్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకటస్వామి నేతృత్వంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో పరీక్షలో జరిగిన లోపాలను నిరసిస్తూ నిరసిస్తూ విద్యార్థులకు భరోసాగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఉదయ్ రాజ్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు అయినటువంటి విద్యార్థుల జీవితాలతో కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం చెలగాటాలు ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ 2026 ప్రశ్న పత్రం లీక్ కావడం వల్ల 20 లక్షల మంది విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలు ఆవిరి అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీటి పరీక్ష రద్దు కావడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని తెలిపారు, 2024 లో కూడా జరిగిన నీట్ పేపర్ లీక్ బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం యావత్ వైద్య విద్యార్థుల లోకానికి వారి భవిష్యత్తుపై నమ్మకం లేకుండా చేసిందని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమగ్ర విచారణ చేపట్టి నిందితులపై నేటి వరకు కూడా కఠినమైనటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 2026 లో కూడా నీట్ పేపర్ మళ్లీ లీక్ అవ్వడం జరిగిందనన్నారు. దీనికి పూర్తిగా నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి యావత్ విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్నటువంటి రోజుల్లో ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక అధ్యక్షులు బొంతల రాజేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంతి వంశీ కృష్ణ, సాయి తేజ, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు , సీనియర్ నాయకులు, ఇతర విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

### డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్.

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**



నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలని డీఎస్పీ లు మహేష్, లింగయ్య సూచించారు. సోమవారం ఆ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో లాంగ్ పెండింగ్ కేసులు వెంటనే క్లియర్ చేయాలని, కేసుల దర్యాప్తు నాణ్యత, నేరల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ లు మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.

విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సి ఐ లు భగవంత్ రెడ్డి, సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి నవీద్, రాజు, అశోక్ బాబు, రాజు, బాలరాజు, రమేష్, రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం, నరేష్, సునీత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**ధర్మారం, జూన్, 8: మన సాక్షి,**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రీడింగ్ ఛాంపియన్, స్పోర్ట్స్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చాటారని అభినందించారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్‌లు అందిస్తోందని వివరించారు.గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ, పత్తిపాక పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బోధన జరుగుతోందని, విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, వీవోఏలు, యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సమక్షంలో 10 మంది విద్యార్థులు పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్, ఉపాధ్యాయులు గంధ్రాతి శ్రీలత, అరుణశ్రీ, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, సీఆర్పీ ఎదుల్ల ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య, యువశక్తి యూత్ ఇర్ఫాన్, వీవోఏ శ్యామల, రవికుమార్, రాజయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు



**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**

పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని, ఒకవేళ నిప్పు పెడితే రూ.5000 నుంచి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట అవశేషాలను కాల్చ వద్దు – ప్రకృతిని కాపాడండి అంటూ రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ప్రజావాణి హాల్ లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వ్యవసాయ శాఖ ఏవోలు, ఏ ఈ వో లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, డీఆర్డీవో వెంకట్ రాములు, డీ ఈ వో గోవింద రాజులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం డీ డీ కే వై పథకం వార్షిక ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష.

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**



పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికపై సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం మరియు రైతుల ఆదాయా లు, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉద్దేశ్యం అన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబం ధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబం ధించిన వార్షిక ప్రణాళికను అమలు చేసేందుకు సమన్వ యంతో కృషి చేయాలని సూచించారు. వార్షిక ప్రణా ళిక అమలులో ఇన్నోవేటివ్ ఉండాలన్నారు. అంతకు ముందు ఆ పథకం నోడల్ అధికారి సాయిబాబా మాట్లాడుతూదేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృ ద్ధికి శుభ పరిణామం అన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలు గు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్, గద్వాల, నారాయ ణపేట ఎంపిక కావడం జరిగిందని ఆయన క్లుప్తంగా వివరించారు. గత జనవరి 3, 4, న జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ నారాయణ పేట జిల్లాలో పర్యటించి పథకం అమలు తీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ వెంకట్ రాము లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డిపివో సుధాకర్ రెడ్డి, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, నాబార్డు అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటో కార్మికుల నిరసన

**నాచారం,జూన్08,మన సాక్షి:**



నగరంలో డంపింగ్ యార్డుల నుండి వ్యర్థాల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన రాంకీ సంస్థ కు వ్యాపార సంస్థలకు చెందిన చెత్త సేకరణ ను అప్పగిస్తే తమ ఉపాధి దెబ్బతింటుందని స్వచ్ఛ ఆటో కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆటో ట్రాలీ డ్రైవర్లు, కార్మికులు తార్నాక లోని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. "రాంకీ గో బ్యాక్" " అంటూ నినాదాలు చేశారు. హోటల్స్ హాస్పిటల్స్ కమర్షియల్ కాంప్లెక్స్ వంటి వాణిజ్య సంస్థల నుండి చెత్త సేకరణ బాధ్యతను రాంకీ సంస్థకు అప్పగించిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న వాణిజ్య సంస్థలకు కూడా నోటీసులు జారీ చేసి, తమ చెత్తను ఆ సంస్థకే అప్పగించాలని రాంకీ ప్రయత్నించడం తమ జీవనోపాధిపై దెబ్బ కొట్టే చర్య అని అన్నారు. ఇప్పటికే మైఫీల్ హోటల్ ను అగ్రిమెంట్ కుదుర్చుకున్నారని రామ్కి సంస్థనే వారి ఆటోలు పెట్టి చెత్త తీసుకువెళ్తారని మండిపడ్డారు. నగరవ్యాప్తంగా అగ్రిమెంట్లు చేసుకుంటే తమ ఉపాధి కోల్పోతామని

వాపోయారు. ప్రభుత్వం తగిన చర్య తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకి దిగుతామని స్వచ్ఛ ఆటో కార్మికుల నాయకుడు రంగనాయకులు నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపర్ నాయక్, ఎత్తిరి గోపి, రాంపల్లి సూరన్న, రామాంజనేయులు, బిక్క శ్రీను, చిన్న నరసింహ, తిరుమలేశు, వీరస్వామి, ఈశ్వర్ ఆదినారాయణ అర్జున్, శేఖర్, దేవా, మధు, షామీర్పేట్ సూరి, అంజి మైలపాక, చందులాలపేట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, కళాశాలల బలోపేతానికి కృషి చేయాలి

**వెల్దండ జూన్ 08**



: ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను బలోపేతం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోతేపల్లి గ్రామం నుంచి సుమారుగా 20 మంది విద్యార్థులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, మరో 20 మంది విద్యార్థులు వెల్దండ ప్రభుత్వ కళాశాలలో జాయిన్ అవుతున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపుతున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోని వసతులపై సర్పంచ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, లెక్చరర్ శివ ప్రసాద్ వార్డు సభ్యులు మార్కండేయుడు యువ నాయకులు ముంత మల్లేష్ ,వరుణ్ కుమార్ మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**



నల్గొండ జిల్లా హైదరాబాదు రోడ్డున ఉన్న తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరా మారావు విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను పట్టు కొని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

వారు విలేకరులతో మాటాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీ పార్టీని స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజ్యాధి కారంలో భాగస్వాములను చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇటువంటి నాయకుని విగ్రహానికి నిప్పు పెట్టడం చాలా దారుణం అన్నారు. దుండగులను పట్టుకుని ఇటువంటి పని చేయకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షుడు మొగులప్ప , గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.